విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

బుధవారం 24 సెప్టెంబరు 2025 8 పేజీలు

- నేడు, రేపు జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన
- బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు
- గాయత్రి అతిథి గృహంలో రాత్రి బస

నేడు తిరుపతి జిల్లాకు సీఎం చంద్రబాబు



విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (నేడు, రేపు) 24, 25 రెండు రోజుల పర్యటనలో భాగంగా సెప్టెంబర్ 24 బుధవారం సాయంత్రం 5.35 గంటలకు తాజ్ హోటల్ దగ్గర ఏర్పాటు చేసిన హెల్ ప్యాడ్ కు చేరుకుని అనంతరం రోడ్డు మార్గన 6.20 గంటలకు తిరుమల గాయత్రి అతిథి గృహం చేరుకుంటారని, అనంతరం 7:40 గంటలకు బేడీ ఆంజనేయస్వామి గుడి వద్దకు ముఖ్యమంత్రి చేరుకుని ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలు సమర్పించి శ్రీవారిని దర్శించు కుంటారని అనంతరం గాయత్రి అతిథి గృహం చేరుకొని రాత్రి బస చేస్తారని, మరుసటి రోజు గురువారం ఉదయం 9:10 నుండి 9:50 గంటల వరకు వెంకటాద్రి నిలయం (పిఏవి- 5), టిటిడి ఏఐ ట్విన్ కమాండ్ సెంటర్-ఇంటెలిజెంట్ క్రౌడ్, సైబర్ కంట్రోల్, శ్రీవారి ప్రసాదాల ఇంగ్రెడియెంట్స్, విజన్ బేస్డ్ సార్టింగ్ మెషిన్ ప్లాంట్ ను ప్రారంభిస్తారు. అనంతరం 10:35 గంటలకు తిరుపతి (హోటల్ తాజ్ సమీప హెలిప్యాడ్) చేరుకుని, అనంతరం హెలికాప్టర్ ద్వారా అమరావతికి బయలుదేరి వెళ్తారని జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

బ్రహ్మాండ నాయకుడి..

బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

- తిరుమల గిరులు విద్యుత్ అలంకరణతో సుందరీకరణ

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి వార్షిక బ్రహ్మోత్సవాలకు టిటిడి సర్వం సిద్ధం. స్వామివారి బ్రహ్మోత్సవాలను కనులారా దర్శించేందుకు భక్తులు తిరుమలకు చేరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా టీటీడీ పలు చర్యలు తీసుకుంది. శ్రీవారి భక్తులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన సాలకట్ల బ్రహ్మోత్స వాలు రానే వచ్చేసాయి. స్వామివారి వైభవాన్ని కనులారా వీక్షించేందుకు

2లో

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

– జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర -చిత్తూరు : పకృతి వ్యవసాయంపై విస్తృతంగా గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని ప్రత్యేక సమావేశం మందిరంలో జిల్లా పకృతి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, వ్యవ సాయ అనుబంధ రంగాల శాఖల సమన్వంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ పకృతి వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులందరూ పకృతి వ్యవసాయాన్ని

2లో

రబీ సీజన్‌కు ఎరువుల సమృద్ధి

- రైతులు ఆందోళన చెందవద్దు
- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: రబీ సీజన్ 2025-26 ఎరువుల సరఫరా పై తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సర్, వ్యవసాయ అధికారి ప్రసాదరావులతో జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.., జిల్లాలో రాబోయే రబీ సీజన్‌లో సుమారు 3.5 లక్షల ఎకరాల్లో వ్యవసాయ, ఇతర పంటలు సాగు చేయనున్నట్లు అంచనా వేశామని తెలిపారు.

2లో

పిఓపి నిధుల పక్కదారిపై..

సస్పెన్షన్ కొరడా...!?

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మహిళా సాధికారత సాధనే ధ్యేయంగా ఏర్పాటు చేసిన డ్వాక్రా సంఘాల్లో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ లక్ష్యం పక్కదారి పడుతోంది.ఎస్సీ, ఎస్టీ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే సంకల్పం నీరుగారుతోంది.ఇదే అంశానికి సంబంధించి ఈనెల 16న విశాలాంధ్ర దినపత్రికలో "డ్వాక్రా సంఘాల నిధులు పక్కదారి"అన్న శీర్షికతో

2లో

- నలుగురు సంఘమిత్రల తొలగింపు
- మరికొందరిపై వేటుపడే అవకాశం
- కొనసాగుతున్న విచారణ
- చర్యలు తప్పవన్న ఎపియం పరశురామి రెడ్డి.
- విశాలాంధ్ర కథనానికి స్పందన

సస్పెన్షన్ కొరడా...!?

(మొదటి పేజీ తరువాయి) వార్త ప్రచురితమైన విషయం విదితమే.ఈ క్రమంలో డిఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి విచారణకు ఆదేశాల ఇచ్చారు.ఈ నేపథ్యంలో డిఎంజి సుధాకర్,సిసి లు,జయచంద్ర,సురేంద్ర రెడ్డి,మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల వీరి ప్రత్యేక కమిటీ ఆధ్వర్యంలో విచారణ నిర్వహించారు. ఇందులోభాగంగా మమత మాక్స్,సాయి మాక్స్,విష్ణుప్రియ మాక్స్,యేసు మాక్స్ వీఓ లలో విచారణ చేపట్టారు.అక్రమాలు తేలిన నేపథ్యంలో ఆ వీఓల పరిది లో సంఘమిత్రలు గా ఉన్న సుబ్రమణ్యం రెడ్డి,శేషాద్రి,రేవతి, నీలవేణి లను సస్పెండ్ చేసినట్లు ఎపియం పరశురామి రెడ్డి తెలిపారు.విచారణ లో భాగంగా ఎస్టీ ఎస్సి మహిళలకు అందాల్సిన పిఓపి సంఘమిత్రలే పక్కదారి పట్టించారని,వాళ్లే నొక్కేసారని తేలిందని తెలిపారు.ఈ క్రమంలో మరో 10 వీఓల్లో విచారణ కొనసాగుతోందని మరికొందరు సంఘమిత్రల పై చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నట్లు వివరించారు.పూర్తి విచారణ అనంతరం నిధులు నొక్కేసిన వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు.ఇప్పటికే మండల స్థాయి,జిల్లా స్థాయిలోను అధికారులకు విచారణ ఆపేయాలని రాజకీయ ఒత్తిళ్లు చేస్తున్నట్లు ఓ వెలుగు శాఖ అధికారి చెప్పారు.సమగ్రమైన విచారణ చేపడితే వెదురుకుప్పం వెలుగు కార్యాలయంలో అక్రమాలు మరిన్ని వెలికివచ్చే అవకాశాలు ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

రబీ సీజన్‌కు ఎరువుల సమృద్ధి

(మొదటి పేజీ తరువాయి) రబీ సీజన్ అక్టోబర్ మొదటి వారం ప్రారంభమవుతున్నందున, రైతులకు ఎరువుల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లాలో ఏపీ మార్క్ఫెడ్, ఆర్ఎస్కెల వద్ద 2,128 మెట్రిక్ టన్నుల యూరియా అలాగే ప్రైవేటు డీలర్ల వద్ద 2,050 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని వివరించారు. కావున రైతులు ఎరువుల సరఫరా పై ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. అదనంగా అక్టోబర్ మొదటి వారం నాటికి కావలసిన యూరియా నిల్వలు తెప్పించి పంపిణీ చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని చెప్పారు. గ్రామాలు, మండలాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేసి, ఆర్ఎస్కేలు, పాక్స్, ప్రైవేటు డీలర్ల ద్వారా ఎరువులు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే, సిఫారసు చేసిన మోతాదు మేరకే ఎరువులు వాడాలని, అధికంగా వాడటం వలన పంటలపై చీడపీడలు అధికమవడమే కాక పర్యావరణానికి హానికరమని రైతులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ గ్రామాల వారీగా సూక్ష్మ ప్రణాళికలు రూపొందించి, ఎరువుల స్టాక్ నిల్వలు, అమ్మకాలను క్రమం తప్పకుండా మానిటరింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి యస్.ప్రసాద్ రావు, ఏపీ మార్క్ఫెడ్ డీఎం పవన్ కుమార్, డీసీఓ తదితర అధికారులు పాల్గొన్నారు.

హ్మోత్సవాలకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి) తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల నుంచి కూడా భక్తులు తిరుమలకు చేరుకుంటారు. ఈనెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు జరగనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా టిటిడి ఏర్పాట్లు చేస్తుంది. అంతేకాకుండా ఈ ఏడాది 16 రకాలు వంటకాలు పంపిణీ చేయనుంది. ఇప్పటికే శ్రీవారి ఆనంద నిలయం తో సహా ఆలయ ప్రాంగణ పరిసరాలు అందంగా ముస్తాబయ్యాయి. ఈ తొమ్మిది రోజులు రకరకాల పుష్పాలతో విద్యుత్ దీపాల కాంతులతో భక్తులకు కనువిందు చేయనుంది. కాగా బ్రహ్మోత్సవాలు జరిగే ఈ తొమ్మిది రోజులు ఉదయం, రాత్రి జరిగే వాహన సేవలను దర్శించుకోవాలని ప్రతి ఒక భక్తుడు కోరుకుంటారు. ఉభయ దేవేరులతో మలయప్ప స్వామి వారు 16 వాహనాల్లో మాడ వీధుల్లో విహరిస్తూ లక్షల మంది భక్తులకు దర్శనం ఇస్తారు. ఈ వాహన సేవలను దర్శించుకోవడానికి మాడవీధుల్లోని మూలాల్లో వేచి ఉండే భక్తులకు 45 నిమిషాల సమయంలో 35 వేల మంది భక్తులు రి ఫీలింగ్ ద్వారా దర్శనం చేసుకునే వీలు కల్పించేలా ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా మాడవీధులు బయట భక్తులు ఈ వాహన సేవలను చూసేందుకు వీలుగా 36 ఎల్ ఈ డి స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రివిలేజ్ దర్శనాలను రద్దు చేసింది. తొమ్మిది రోజులు పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీవారి ఆలయంలో రూ 3.5 కోట్ల విలువైన 60 టన్నుల పుష్పాలతో అలంకరిస్తారు. వాహన సేవల సమయంతో పాటు వివిధ సమయంలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చేందుకు దేశంలో ఉన్న 29 రాష్ట్రాల నుంచి 229 కళాబృందాలు తిరుమలకు చేరుకుంటున్నాయి. ఇప్పటికే భక్తులకు సేవ చేసేందుకు 3500 మంది శ్రీవారి సేవకులు తొమ్మిది రోజులు పాటు అందుబాటులో ఉండనున్నారు. తిరుమల కొండ పైన ప్రతి ఒక నాలుగు నిమిషాలకు ప్రభుత్వ బస్సుల ద్వారా యాత్రికులను నిర్దేశిత ప్రాంతాలకు వెళ్లే వీలుని కల్పించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 3 వేల సీసీ కెమెరాలతో నిఘాను ఏర్పాటు చేశారు. అంతేకాదు 2000 మంది సెక్యూరిటీ, 4700 మంది పోలీసులు 450 మంది సీనియర్ అధికారులతో భద్రతను ఏర్పాటు చేశారు. వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో భక్తులకు ఉదయం 8 నుంచి రాత్రి 11 వరకు అన్న ప్రసాదం పంపిణీ చేస్తారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు 8 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచనున్నారు. తిరుపతిలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చారు. పారిశుద్ధ్య విధులు పర్యవేక్షించే అధికారులు పనిచేసే సిబ్బందిని అందులో మ్యాపింగ్ చేస్తారు. భక్తుల ఫీడ్ బ్యాక్ ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. తిరుమల క్షేత్రంలో భక్తులు తమ పాదరక్ష లను భద్రపరచుకునేందుకు కౌంటర్లను ఏర్పాటు చేశారు.

పక్కృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

(మొదటి పేజీ తరువాయి) ఆచరించేలా విశ్వ వ్యాప్తి చేయడం వ్యవసాయన్ని లాభదాయకంగా స్థిరంగా వాతావరణన్ని తట్టుకోగలిగేలా చేయడం ప్రతి ఒక్కరికి సురక్షితమైన ఆహారాన్ని అందించడం, నేల ఆరోగ్యాన్ని మెరుగుపర చడం రాబోయే తరాలకు నీటిని సంరక్షించడం ఈ పకృతి వ్యవసాయం యొక్క ముఖ్య ఉద్దేశాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలో అనుకూలమైన పద్ధతులు ద్వారా రైతులు పకృతి వ్యవసాయం ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చునని తెలిపారు, జిల్లాలో పాడి రైతులను అభివృద్ధి చేయడానికి, పశుగ్రాసం పెంచడానికి సహజ సేంద్రియ వ్యవసాయ విధానాల గురించి రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు, గ్రామ ,మండల స్థాయిలో నిర్వహించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం పెంపొందించడానికి కృషి చేస్తుందని దీన్ని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ ఆనంద శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయ లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రకృతి వ్యవసాయం పై మూడు రోజుల అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని, మాస్టర్ ట్రైనర్ ల ద్వారా శిక్షణ పొందిన సిబ్బంది గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. డి ఆర్ డి ఏ ద్వారా సేంద్రీయ వ్యవసాయానికి సంబంధించి రుణ సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లాలోనిప్రతిగ్రామంలోరైతులను ప్రకృతి వ్యవసాయం దిశగా ప్రోత్సహించాలని అందుకు సంబంధించిన సమగ్ర ప్రణాళికలుఅధికారులు చేపట్టాలని ఆదేశించారు, రెండు వారాలు లోపల లబ్ధిదారులు ఎంపిక పూర్తిచేయాలనిఆదేశించారు. ప్రకృతివ్యవసాయాన్నిప్రోత్సహించడంలో అన్ని శాఖల విభాగాలు భాగస్వాములు కావాలని తెలిపారు . ఈ సందర్భంగా జిల్లాలో పకృతి వ్యవసాయ విధానాన్ని చేపట్టిన రైతులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ , వ్యవసాయ శాఖ అధికారులు ఉద్యాన శాఖ డీడి మధుసూదన్ రావు డిఆర్డిఏ పీడి శ్రీదేవి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, ఆరిఫ్, సెరికల్చర్ జీడి పద్మావతి, ఉపాధి హామీపిడి రవికుమార్, వ్యవసాయ శాఖ జెడిమురళీకృష్ణ అనుబంధ శాఖల అధికారులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్పత్తి రంగానికి ఊతం జీఎస్టీ సంస్కరణలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: వికసిత్ భారత్ 2047 సాధనే లక్ష్యంగా ఆత్మనిర్భార్ భారత్‌కు బాటలు వేస్తూ స్థానిక ఉత్పత్తి రంగానికి జీఎస్సీ సంస్కరణలు ఊతమిస్తాయని టీడీపీ రాష్ట్ర బీసీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్‌రావు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్ డబుల్ బెనిఫిట్ ఇస్తూ జీఎస్టీ శ్లాబులు నుంచి 2 శ్లాబులకు పరిమితం చేశారన్నారు. దీని వల్ల రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సుమారు రూ.15వేలు ఆదా అవుతుందని తెలిపారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు ఊరటనిస్తూ రోజువారి అవసరాల నుంచి గృహోపకరణాల వస్తువుల వరకు ప్రతిది తక్కువ ధరకే సామాన్యులకు అందుబాటులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దశరదాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల రవి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో..

టీటీడీలో కుంభకోణాల మయం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : వైసీపీ పాలనలో గత ఐదేళ్లలుగా తిరుమల, తిరుపతి దేవస్థానంలో భారీస్థాయిలో కోట్ల రూపాయల అవినితిజరిగిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శిరెడ్డివారి గురవారెడ్డి ఆరోపించారు. ఏర్పేడు మండల కేంద్రంలో ఆయన స్థానిక టీడీపీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో టీటీడీలో పనిచేసిన ఉద్యోగి రవికుమార్చైర్మన్ గా కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డి భారీ స్థాయిలో కోట్ల రూపాయల అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు. అయితే భారీస్థాయిలో అక్రమాలకు పాల్పడిన వైసీపీ నేతలు నేడు తప్పుడు ప్రచారాలు చేయడం బాధాకరమన్నారు. వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఆయన తీవ్రంగా ఖండించారు. 2023లో ఈవోగా చైర్మన్ గా పనిచేసినధర్మారెడ్డి, కరుణాకర్ రెడ్డిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగేవ్వరరావు, కృష్ణవేణి, బాలాజీరావు, మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య, భారతానికి పునాది ఆయుర్వేదం

విశాలాంధ్ర - పుత్తూరు : ఆయుర్వేద వైద్యం ఆరోగ్యవంతమైన భారతదే శానికి పునాది వేస్తుందని డాక్టర్ బి. చంద్రమౌళి అన్నారు. మంగళ వారం 10వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరులో వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆయుర్వేద దినోత్సవం జరిగింది. ఈ దినోత్సవానికి అధ్యక్షత వహించినటువంటి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ భారతీయ వైద్యశాస్త్రాన్ని విదేశాలలో కూడా ఆదరిస్తున్నారని, ఆయుర్వేద వైద్యం కేవలం వైద్య పద్ధతి మాత్రమే కాకుండా జీవన విధానానికి మార్గదర్శకంగా నిలిచే శాస్త్రమని అన్నారు.భారతీయ ప్రాచీన వైద్య పితామహుడుగా పేరుగాంచిన ధన్వంతరి జయంతిని ఆయుర్వేద జయంతిగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ రోగాలు వచ్చిన తర్వాత మాత్రమే కాకుండా రోగాలు రాకుండా ముందే నివారించడంలో ఆయుర్వేద వైద్య విద్య సహాయపడుతుందని అన్నారు. ఆయుర్వేద విధానంలో యోగా, ధ్యానము, ఆరోగ్యకర ఆహారాన్ని తీసుకోవడం ముఖ్యాంశాలని పలువురు వక్తలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మన్యం నరసింహులు, వృక్షశాస్త్ర విభాగ అధ్యక్షులు డాక్టర్ జై. కోటేశ్వరరావు, శ్రీమతి ఎస్. పద్మావతి మరియు విద్యార్తినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన ద్వారా క్యాన్సర్ మహమ్మారిని నిర్మూలిద్దాం

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : రాష్ట్రీయ సేవా సమితి (రాస్) ఆధ్వర్యంలో టాటా ట్రస్ట్, శ్రీపద్మావతి విశ్వవిద్యాలయం సౌజన్యంతో తిరుపతిలోని స్థానిక జెల్. కాలనీ క్లస్టర్ సంబంధించి రాస్ సేవా నిలయంలో మహిళలకు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. టాటా ట్రస్ట్ అధికారి హేమంత్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఇబ్బంది ఎదుర్కొంటున్న క్యాన్సర్ మహమ్మారిని అవగాహన ద్వారా నిర్మూలించాలని పిలుపునిచ్చారు. ప్రతి మహిళ క్యాన్సర్ పట్ల శ్రద్ధ వహించాలని, పొగాకు, గుట్కా, మద్యపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాస్ పొదుపు సంఘాల డైరెక్టర్ వి.నాగరాజు మాట్లాడుతూ మహిళల్లో ఎక్కువగా గర్భసంచి రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశము ఎక్కువగా ఉంది పరీక్షలు చేసుకుని తొలి దశలోనే గుర్తిస్తే క్యాన్సర్ జయించవచ్చుని తెలిపారు. మహిళలు క్యాన్సర్ పై అవగాహన పెంచుకొని క్రమం తప్పకుండా సంవత్సరంకు ఒకసారి పరీక్షలు చేసుకొని జీవన ప్రమాణాన్ని పెంచుకొని వారి కుటుంబాన్ని కాపాడుకోవాలని తెలిపారు. అలాగే పద్మావతి విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ డి. హైమావతి మాట్లాడుతూ మహిళలందరూ 30సంవత్సరాలు దాటిన తర్వాత ప్రతి ఒక్కరూ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమానికి 120 మంది మహిళలు మధుమేహం రక్తపోటు హైపాటిస్ బిపీ పరీక్షలను ఉచితంగా చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిబ్బంది ఎల్. బాలాజీ, భ్రమరాంబ క్లస్టర్ లీడర్ దీప తదితర మహిళలు పాల్గొన్నారు.

వెంకటరామిరెడ్డిని పరామర్శించిన మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతికి చెందిన ఎం.ఎం.హౌస్ అధినేత కదిరి మంగళం వెంకటరామిరెడ్డి ఇంట విషాదం చోటు చేసుకుంది. వెంకటరామిరెడ్డి సతీమణి కదిరిమంగళం లక్ష్మమ్మకి తల్లి అయిన యాబాకు సుబ్బమ్మ సోమవారం రాత్రి మృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి రామచంద్రాపురం మండలం నడవలూరు గ్రామంలోని ఆమె ఇంటికి వెళ్లి సుబ్బమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం వెంకటరామిరెడ్డితో పాటు కుటుంబ సభ్యులు అందరినీ పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో నడవలూరు సర్పంచ్ గణపతిరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నేతలు తులసీరామి రెడ్డి, ముచ్చేలి కిరణ్‌కుమార్‌రెడ్డిలు వున్నారు.

బాలత్రిపుర సుందరిదేవి అలంకరణలో బంగారమ్మ

విశాలాంధ్ర- కార్వేటినగరం : దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారికి అభిషేకాలు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు వివిధ గ్రామాల నుండి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మొదటిరోజు ఉబేదారులుగా ఉదయ్ కుమార్ నందకుమార్లు వ్యవహరించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయం పరిసరాలంతా విద్యుత్ దీపాలతో అలంకరించారు. అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్ర మంలో అధ్యక్షులుకే ప్రసాద్ ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి, కార్యదర్శి చంద్రశేఖర్ పిళే పాల్గొన్నారు.

రైతుల అభివృదికి అందుబాటులో ఉంటాం

- ఎ.ఎం.సి చైర్మన్ జి.ఎం రాజు

విశాలాంధ్ర - కుప్పం : చంద్రన్న వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను ఎ.ఎం.సి చైర్మన్ జి.ఎం రాజు తెల్లవారుజామున 4 గంటలకు సందర్శించారు. మార్కెట్ యార్డ్ కు తీసుకొచ్చిన వ్యవసాయ ఉత్పత్తులన, వివిధ రకాల కూరగాయలును పరిశీలించారు. రైతులతో కలిసి వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఒకవేళ సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొస్తే ప్రతి రైతుకు అండగా ఉంటామని సమస్య ను పరిష్కరించేలా చూస్తామని రైతులకు హామీ ఇచ్చారు. చంద్రన్న వ్యవసాయ మార్కెట్ యార్డ్ మరింత అభివృద్ధికి సిఎం చంద్రబాబు నాయుడు కట్టుబడి వున్నారని, కుప్పం నియోజకవర్గ రైతుల కోసం సాగు నీరుకు లోటు లేకుండా హంద్రీ నీవా ప్రాజెక్ట్ ద్వారా నీరు తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎ.ఎం.సి డైరెక్టర్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్ మృతికి వైయస్సార్సీపి నాయకులు సంతాపం

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండల చీలంపల్లి గ్రామస్తులు వార్డు మెంబర్ రెడ్డమ్మ రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు.పార్థివ దేహా నికి నివాళులు అర్పించడానికి చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు రావడం జరిగినది. ఈయనతోపాటు వైఎస్ఆర్సిపి నాయకులు మొగసాల రెడ్డప్ప తదితర మండల ఎంపిటిసి, సర్పంచులు నాయకులు కార్యకర్తలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో బోయ కొండ గంగమ్మ

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన భోగి పండుగ గంగమ్మ ఆలయం నందు జరిగే దసరా మహోత్సవాల సందర్భంగా మొదటి రోజున అమ్మవారు బాల త్రిపుర సుందరి అలంకరణలో దర్శనమిచ్చారు ప్రధాన అర్చకులు అమ్మవారిని అత్యంత వైభవంగా అలంకరించారు ఆలయ ఈవో ఏకాంబరం దగ్గరుండి భక్తులకు ఏ ఇబ్బంది లేకుండా తీర్థప్రసాదాలు ఉచిత అన్నదానాలను పర్యవేక్షించారు మంగళవారం ఉదయదారులుగా ఎం వేణుగోపాల్ రెడ్డి సుగుణ తిరుపతి వారు శివకుమార్ శ్రీమతి దుర్గ బెంగళూరు వారు ఒంటిమిట్ట నాయిని వారు చౌడేపల్లి వాసులు పిల్లారి జీవన్ ప్రకాష్ ఫ్యామిలీ వారు మణికంఠ సుమలత మదనపల్లి వారు మురళి కన్యాకుమారి మదనపల్లి వారు అనుమప్ప విద్యావతి మలబాగలవారు దారులుగా పూజలు పాల్గొన్నారు

ఇరికిపెంట పంచాయతీలో జిల్లా కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం పాయలగుట్ట, గువ్వలగుట్ట గ్రామాలలో జిల్లా కలెక్టర్ సోమల మండలం, ఇరికిపెంట పంచాయతీ, చెన్నపట్నం చెరువులను స్కూటర్ లో వెళ్ళి పర్యటించి గ్రామ ప్రజలతో ముఖ్యముఖీ మాట్లాడారు. తమ గ్రామానికి విచ్చేసిన కలెక్టర్ కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడానికి లబ్ధిదారులు బ్యాంక్ ఖాతాలను కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. పర్యటన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్య ద్వారా ఉపాధి పొందవచ్చునని, గిరిజన పిల్లలను తమ తల్లిదండ్రులు తప్పక బడికి పంపాలని, విద్య గిరిజన కుటుంబాలలో సమూల మార్పులు తెస్తుందన్నారు. ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని సూచించారు. పాయలగుట్టలో ప్రజల సమస్యలను ఆరా తీయగా గ్రామ ప్రజలు పాయలగుట్టకు వెళ్ళే దారి సరిగాలేదని, శాశ్వత పరిష్కారం కోరారు. చెన్నపట్నం చెరువు కట్ట కింద వైపు గండిపడి ఉన్న గువ్వలగుట్ట దారిని పరిశీలించారు. గండిపడిన దారిలో కల్వర్ట్ నిర్మించడానికి అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని, ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని పిఆర్ అధికారులను ఆదేశించారు. ఆధార్, రేషన్ కార్డులు లేని వారికి కార్డులు మంజూరు చేయుటకు వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గువ్వలగుట్టలో యానాది కవిత పేరుతో భూమి పట్టా, బోర్ సర్వీసు ఇవ్వాలని రెవిన్యూ, విద్యుత్ శాఖకు ఆదేశాల జారీచేశారు. అనంతరం పాయలగుట్టలో 14 ఇళ్లకు ఒక్కొక్క ఇంటికి ఒక లక్ష 50 వేలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. లబ్ధిదారులు తప్పనిసరిగా బ్యాంకు ఖాతాలు కలిగి ఉండాలని తెలిపారు. పాయలగుట్ట సమీపంలోని హేచరీ వల్ల తమకు సమస్య ఉందని తెలిపారు. ఎస్ హనుమంతు పేరుతో భూమి పట్టా, బోరుకు సర్వీసు ఏర్పాటు చేయాలని సూచించారు. పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిపిఓ సుధాకర్, తహశీల్దార్ మధుసూదన్, ఎంపిడిఓ ప్రసాద్, ఇరిగేషన్ శాఖ అధికారి ఝాన్సీ, ఇరికిపెంట సర్పంచ్ రెడ్డెప్ప, ఏఎంసి చైర్మన్ శ్రీనివాసులు నాయుడు, ఇరికిపెంట చెరువు చైర్మన్ గల్లా బోస్, ఇతర సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర- చిత్తూరు: బాగ పరిష్కారం ద్వారా సంక్రమించిన ఇంటి స్థలాన్ని ఆక్రమించేందుకు జీడీ నెల్లూరు మండలం పాత వెంకటాపురం పంచాయతీ గెరికలపల్లికి చెందిన సందీప్ నాయుడు, మనోహర్ నాయుడు అనే వ్యక్తులు దౌర్జన్యానికి పాల్పడుతున్నారని అదే గ్రామానికి చెందిన మహాలక్ష్మి ఆరోపించారు. చిత్తూరు ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తమ గ్రామంలో ఉన్న ఆస్తిని గతంలో పూర్వీకులు బాగా పరిష్కారం చేసి ఇచ్చారని చెప్పారు. అయితే ఈ భూమిని ఆక్రమించేందుకు సందీప్ నాయుడు తప్పుడు పత్రాలు సృష్టించి వేధిస్తున్నారని వాపోయారు. వారి దౌర్జన్యం పై పోలీసులకు ఫిర్యాదు చేయగా మా పైనే కేసు పెడతామని బెదిరించారని కన్నీళ్ల పర్యంతమయ్యారు. మాకు సందీప్ నాయుడు అనే వ్యక్తితో పాటు అతని అనుచరులు బాబు నాయుడు, నీరజాక్షలు నాయుడు నుంచి ప్రాణహాని ఉందని ఆవేదన చెందారు. జిల్లా ఎస్పీ స్పందించి చట్టపరంగా తమకు న్యాయం జరిగేలా చూడాలని విన్నవించారు. గుడిపాల మండలం రామాపురం గ్రామానికి చెందిన మురగయ్య తమ భూమి ఆన్లైన్లో వేరే వ్యక్తి పేరిట నమోదు అయిందని దీని సరిచేయాలని పలుమార్లు అధికారులు చుట్టూ తిరిగిన ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి తనకి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆరిమాని గంగమ్మ నవరాత్రి ఏర్పాట్లు పరిశీలించిన తాసిల్దార్

విశాలాంధ్ర - ఎస్.ఆర్.పురం: మండలంలోని తయ్యూరు పాయకట్టు ఇలవేల్పు శ్రీ గంగమ్మ తల్లి దసరా ఉత్సవాల జరుగుతున్న ఆరిమాని గంగమ్మ నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను ఎస్ఆర్ పురం తాసిల్దార్ లోకనాథ పిల్లై సోమవారం పరిశీలించారు. ఆలయ పరిసరాలలో జరుగుతున్న సన్నాహక పనులు, భక్తుల సౌకర్యం కోసం చేపడుతున్న ఏర్పాట్లు, భద్రతా చర్యలు, నీటి-విద్యుత్ వసతులు తదితర అంశాలను ఆయన సమీక్షించారు. అ తాసిల్దార్ లోకనాథ పిల్లైకి ఆలయ ఈవో వెంకట రాయల్ మరియు ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఘన సన్మానం చేశారు. స్థానిక భక్తులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై తాసిల్దార్‌ను ఆత్మీయంగా స్వాగతించారు. నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా జరగాలని తాసిల్దార్ ఆకాంక్షించారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

విశాలాంధ్ర - పాకాల : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ వి రమేష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రమశిక్షణ, ఏకాగ్రతలు లక్ష్యాన్ని సాధించడానికి సాధనాలుగా తోడ్పడతాయన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో బాలుర, బాలికల జూనియర్ కళాశాల ల ప్రిన్సిపాల్ లు ఉమామహేశ్వరి, రెడ్డి రామరాజు, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మాసలామణి, అధ్యాపకులు ఈశ్వర బాబు, మహబూబ్ బాషా, డిల్లీ ప్రసాద్, కుమార్ రాజా, వినోద్, మోహన్ బెహరా, చిట్టి కళావతి, రమణమ్మ,విద్యార్థులు పాల్గొన్నారు.

బాలకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపిన ప్రభుత్వ విప్

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం ప్రజల కోసం క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష సెంటర్ ను కుప్పం ప్రాంతంలో ప్రారంభించినందుకు బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కి మంగళవారం అమరావతి అసెంబ్లీ ప్రాంగణంలో ప్రభుత్వ విప్ కె.శ్రీకాంత్ కలిసి కుప్పం నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలపడం జరిగింది అని ఆయన తెలిపారు. కుప్పం నియోజకవర్గ ప్రజల కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటుందని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హామీ ఇచ్చారని ప్రభుత్వ విప్ కె.శ్రీకాంత్ తెలిపారు.

గణనాధుని సేవలో విజయనగరం ఎంపి

విశాలాంధ్ర- పూతల పట్టు: పూతలపట్టు నియోజ కవర్గం ఐరాల మండలం.శ్రీ స్వామి వారిని దర్శించుకున్న విజయ నగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు కుటుంబ సమే తంగా స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , తరువాత దేవస్థానం నిత్య అన్న దాన భవనం నందు స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరింటెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, ఉన్నారు.

స్వామివారిని దర్శించుకున్న సినీ నటుడు ఉదయ్ శంకర్

విశాలాంధ్ర-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాలమండలం. శ్రీ స్వామివారిని దర్శించుకున్న సినీ నటుడు ఉదయ్ శంకర్ , స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి ప్రసాదాలు అందజేసిన ఆలయ సూపర్డెంట్ కోదండపాణి, తదితరులు ఉన్నారు.

ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవాలి

- అసెంబ్లీలో పలు సమస్యలను ప్రస్తావించిన ఎమ్మెల్యే ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేడు: ప్రమాదవశాత్తు మృతి చెందిన బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు.మంగళవారం ఆయన అసెంబ్లీలో పలు సమస్యలను ప్రస్తావించారు.నియోజకవర్గంలోని సత్యవేడు మండలం రాచపాలెంలో ఇటీవల పిడుగులు పడి ఇద్దరు విద్యార్థులు మృతి చెందార న్నారు.అలాగే వరదయ్యపాలెం మండలం కువ్వాకొల్లి గ్రామంలో ఓఎస్సీ అమ్మాయి ఇంటర్ చదువుకుంటున్న విద్యార్థిని పశువులు తొలుకుంటూ వెళ్లి గుంటలో పడి మృతి చెందారన్నారు.దీంతోపాటు ముసలిపాలెంలో పెయింట్ కొడుతూ కరెంటు షాక్తో ఓ యువకుడు మరణించిన విషయాన్ని సభాఅధ్యక్షుడు దృష్టికి తెచ్చారు.ఇలాంటి హఠాత్తుగా మరణించినటువంటి పేదవారికి,ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ బాధితులను ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని మీ ద్వారా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాన న్నారు.శ్రీసిటీలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దాదాపు 250 కంపెనీలు నడుస్తుండడం వల్ల నియోజకవర్గ కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఆపద్బాంధుడుగా పేరున్న ముఖ్యమంత్రి వివిధ ప్రమాదాల్లో హఠాత్తుగా ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విన్నవించారు.

దంతాలు, కంటి చూపు సమస్యలపై " ఈ.ఎస్.ఐ"లో అవగాహన

విశాలాంధ్ర -తిరుపతి : ప్రతి ఒక్కరూ కంటి చూపు,నోటి దుర్వాసన, పంటి చిగుళ్ల వాపు వంటి సమస్యలపై అవగాహన పెంచుకొని ప్రతి ఆరు నెలలకు ఒకసారి కన్నులు, దంతాలను డాక్టర్స్ తో పరీక్షించుకోవాలని ఈ. ఎస్. ఐ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఎం. శ్యాంబాబు పేర్కొన్నారు.స్థానిక ఆర్. సి. రోడ్ లోని ఈ. ఎస్. ఐ. ఆసుపత్రి లో మెడికల్ సూపరింటెండెంట్ శ్యాంబాబు ఆధ్వర్యంలో "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" లో భాగంగా కన్ను, దంతాల సమస్య పై మహిళలకు, రోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జి ఆర్.ఎం.ఓ. డాక్టర్. జి. శివమహేశ్వర, ఇతర డాక్టర్స్ సునీతా రాణి, పద్మహస్త, భాగ్యలక్ష్మి, గౌతమి తదితరులు పాల్గొన్నారు. కాగా, స్థానిక వి. వి. మహల్ రోడ్ లోని శుభమస్తు షాపింగ్ మాల్ లో పనిచేసే ఈ. ఎస్. ఐ. లబ్ధిదారులైన సిబ్బంది కి మెడికల్ క్యాంపు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఈ శిబిరం లో డాక్టర్స్ వి. మృణాలిని, పి. జి. ఎస్. దిలీప్, వి.గాయత్రి, హెడ్ నర్స్ ఎం.జ్ఞాన ప్రసూనా, వైద్య సిబ్బంది ఎస్. సుబ్రహ్మణ్యం,పి. హేమలత, పి. పద్మజా, పి. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మహేంద్ర యువో టెక్ 475డిఐ ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి : నంబర్ వన్ ట్రాక్టర్ బ్రాండ్ అయిన మహీంద్రా ట్రాక్టర్స్ సరికొత్తగా మహీంద్రా యువో టెక్ం 475 డిఐ పేరిట 42 హెచ్‌పీ ట్రాక్టరును ఆవిష్కరించింది. వ్యవసాయం, వ్యవసాయేతర పనులను కూడా సులభంగా చక్కబెట్టే విధంగా అసాధారణమైన పనితీరు, ఆధునిక సాంకేతికత, మరింత శక్తితో రైతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అత్యధిక ఉత్పాదకత, మరింతగా ఇంధనం ఆదా చేయగలిగే విధంగా, సౌకర్యవంతంగా ఉండేలా రూపొందించిన మహీంద్రా యువో టెక్ం 475 డిఐ, దేశవ్యాప్తంగా రైతులకు విశ్వసనీయమైన భాగస్వామిగా నిలుస్తుందని ఆ సంస్థ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. కీలకమైన ఇంజిన్ విడిభాగాలను నీరు, కలుషితాలు దెబ్బతీయకుండా నివారించడం ద్వారా వాటర్ సెపరేటరు, ఇంజిన్ జీవితకాలాన్ని పెంచుతుంది. ఇంధనం నుంచి నీటిని తొలగించడం ద్వారా వాటర్ సెపరేటరు అనేది తుప్పు పట్టడం, ఇంధనం సిస్టంలో అడ్డంకులు ఏర్పడటంలాంటి రిస్కులను తగ్గించి, ఇంజిన్ పనితీరును మెరుగుపరుస్తుంది. ఇంజిన్ జీవితకాలాన్ని పెంచుతుందన్నారు. ఇందులోని మల్టీ-స్పీడ్ పీటీవో (ఎంఎస్‌పీటీవో) అనేది నిర్దిష్ట పనులకు అనుగుణంగా, ఇతరత్రా పరికరాలను ఆపరేట్ చేయడం లాంటి వాటికి తగ్గట్లుగా పీటీవోను సరి చేసుకునేందుకు వీలు కల్పిస్తుంది. దీనివల్ల టర్నరౌండ్ సమయం వేగవంతం కావడంతో పాటు ఇంధనం కూడా ఆదా అవుతుంది. ఫలితంగా నిర్వహణ వ్యయాలు తగ్గుతాయి అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర వ్యాప్తంగా మహీంద్రా ట్రాక్టర్ డీలర్‌షిప్‌లలో ఈ ట్రాక్టరు అందుబాటులో ఉందని, వినియోగదారుల అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇసుకాసురలపై మెరుపు దాడులు

- ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలం పిల్ల పాలెం సమీపంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారంతో మంగళవారం తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించగా నాలుగు ఇసుక ట్రాక్టర్లను, ఒక జెసిబి ని స్వాధీనం చేసుకొని గాజులమండ్యం పోలీస్ స్టేషన్ కు తరలించారు.

అట్టడుగు వర్గాల వారికి చేయూత ఇవ్వడానికే పీ4అమలు

సెక్రటరీలు,సచివాలయ సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో జడ్పిటిసి విజయలక్ష్మి

విశాలాంధ్ర-సత్యవేడు: అట్టడుగు వర్గాలకు ఆర్థికంగా చేయూత అందించి వారి కుటుంబ జీవన ప్రమాణాలను మెరుగుపరి చేందుకే ప్రభుత్వం పీ4 విధానం అమలుకు శ్రీకారం చుట్టిన ట్టు సత్యవేడు జడ్పిటిసి విజయలక్ష్మి చెప్పారు.మంగళ వారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రతిమ అధ్యక్షతన, పరిపాలన అధికారి త్రివిక్రమరావు పర్యవేక్షణలో పిఫోర్ అమలు, స్వచ్ఛతహసేవ ప్రత్యేక డ్రైవ్ పై పంచాయతీ సెక్రటరీలు,సచివా లయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సంద ర్భంగా జడ్పిటిసి విజయలక్ష్మి మాట్లాడుతూ మండలంలో 3388 కుటుంబాలను పిఫోర్ ద్వారా బంగారు కుటుంబాలుగా గుర్తించ డం జరిగిందన్నారు.అయితే ఈ కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలంటే సంపదలో పైవరుసలో ఉన్న కుటుం బాలు దత్తత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.పైగా పీ4 ప్రధాన ఉద్దేశం కూడా ఇదే అన్నారు.కానీ ఇందుకు నిర్మాణాత్మక, స్థిరమ్మైన విధానం ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ తరహా వినూత్న కార్యక్రమాలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు గతం లోనూ శ్రీకారం చుట్టిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు. ఇందు లో భాగంగానే 1999లో కదులుదాం రండి మనం జన్మభూమికి,తల్లి పాల రుణం కొంత తీర్చటానికి నినాదంతో చేపట్టిన జన్మభూమి కార్యక్రమం సూపర్ సక్సెస్ అయిన విష యాన్ని ఆమె గుర్తు చేశారు. అందువల్ల సర్వే ద్వారా అధికారులు గుర్తించిన బంగారు కుటుంబాలను ప్రవాసాంధ్రలు, వివిధ వర్గాల సంపన్నులు దత్తత తీసుకొని వారి ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచాలని ఆమె పిలుపునిచ్చారు. పరిపాలనాధికారి త్రివిక్రమ రావు మాట్లాడుతూ స్వచ్ఛతహ సేవా కార్యక్రమం పగడ్బందీగా జరిగేలా పంచాయతీ సెక్రటరీలు చూడాలన్నారు. గ్రామాల్లో ప్రస్తుతం వర్షం పడడం వల్ల ఎక్కడ కూడా పారిశుధ్య లోపం తలెత్తకుండా దృష్టి సారించాలన్నారు.తదనంతరం పిఫోర్ విధానం అమలుపై రిసోర్స్పర్సన్లు సాయి,శివయ్య వివరించారు. ఈ సమావేశంలో ఇన్చార్జి ఈవో అండ్ ఆర్డి మునిరవికు మార్, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల గడువు పొడిగింపు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వ ర్యంలో నిర్వహించబడుతున్న ఎస్.ఎస్.సి (10వ తరగతి), ఇంటర్మీడియట్ (ఏపీ ఓఎస్ ఎస్) కోర్సులలో 2025 - 26 విద్యాసం వత్సరం ప్రవేశాల గడువు పొడిగించినట్లు తిరుపతి జిల్లా విద్యాధికారి కె.వి.యన్. కుమార్ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు రూ.200/- అపరాధ రుసుముతో ఈ నెల 31వ తేదీ వరకు దరఖాస్తులు సమ ర్పించవ చ్చని, అభ్యర్థులు తమ పూరించిన దరఖాస్తు లను "మీ-సేవ" లేదా "ఏపీ ఆన్‌లైన్" కేంద్రాల ద్వారా అప్‌లోడ్ చేసి ప్రవేశం పొందవచ్చని సూచించారు. మరిన్ని వివరాల కోసం ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ, తిరుపతి జిల్లా కార్యాలయాన్ని సం ప్రదిం చవచ్చని, పూర్తి వివరాలు అధికారిక వెబ్‌సైట్ www.apopens chool.ap gov. inలో లభిస్తాయని ఆ ప్రకటనలో తెలియజేశారు.

నారాయణలో స్మార్ట్ ఇండియా హకథాన్ 2025

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి (ఇంటర్నల్) స్మార్ట్ ఇండియా హాకథాన్ 2025 ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలశాల ప్రిన్సిపాల్ రవి ప్రసాద్ మాట్లాడు తూ ఈ ప్రోగ్రామ్ విద్యార్థులలో సృజనాత్మకతను, ఆవిష్కరణాత్మక ఆలోచనను ప్రోత్సహించేందుకు జాతీయ స్థాయిలో నిర్వహించబడుతున్న ఒక ప్రతిష్టాత్మక పోటీ. స్మార్ట్ ఇండియా హకథాన్ విద్యార్థులకు వారి ఆలోచనలను రూపకం చేసుకునే అవకాశం ఇస్తుందన్నారు సాఫ్ట్వేర్, హార్డ్వేర్ ప్రాజెక్టులు, డిజిటల్ పరిష్కారాలు మొదలైన విభాగాల్లో ఈ హకథాన్ ద్వారా అగ్ర పరిశ్రమలు, ప్రభుత్వ శాఖలు ఉన్న సవాళ్లపై పని చేసి వాటికి ప్రామాణిక పరిష్కారాలు విద్యార్థుల చేతుల మీదుగా రూపుదిద్దతాయి.గత ఐదు సంవత్సరాలనుంచి స్మార్ట్ ఇండియా హాకథాన్(ఎస్ .ఐ . హెచ్) లో పాల్గొనడానికి మా విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహగా పాల్గొంటున్నారన్నారు.ఈ కార్యక్రమములో నారాయణ ఇంజనీరింగ్ కళాశాల గూడూరు విద్యార్థులు అన్ని డిపార్మెంట్ నుంచి 121 టీమ్స్ , ఒక్కో టీం కి ఆరుమంది విద్యార్థులు చొప్పున మొత్తం 726 మంది పాల్గొన్నారు. ఇందులో నుంచి 50 టీమ్స్ ని ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ దత్తాత్రేయ శర్మ , కళాశాల డీన్ విశ్వక్సేన రెడ్డి ఈ కార్యక్రమంలో ఏవో కొండారెడ్డి, వివిధ విభాగాధిపతులు , తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - చంద్రగిరి: స్వస్త్ నారీ స్వసక్తి పరవార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి పట్టణంలోని భారత్ నగర్ లో ఆర్‌హెచ్‌టిసి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ అధ్యక్షతన మంగళ వారం క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంఆర్‌హెచ్‌ఆర్‌యు కు చెందిన డాక్టర్ వెన్నెల మాట్లాడుతూ, క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని, క్యాన్సర్ అనేది మన ఆధునిక ప్రపంచంలో నిరంతరం పెరుగుతున్న వ్యాదని, పాన్ పరాగ్, గుట్కా, పొగాకు ఉత్పత్తులు అధికంగా వాడేవారికి నోటి క్యాన్సర్ లు వస్తాయ న్నారు. పొగాకు వాడకంను మానేయాలని, అలాగే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లు, వ్యక్తిగత శుభ్రత లోపించడం, అధిక రక్తస్రావం అవుతున్నా నిర్లక్ష్యం చేయడం, హార్మోనియల్ టాబ్లెట్ లు అధిక మొత్తంలో తీసుకోవడం వలన, ఈ క్యాన్సర్ల బారిన పడే అవకాశం ఉంటుందని తెలిపారు. నెలసరి సమ యంలో సానిటరీ న్యాపిక్స్ వాడటం, ఇన్ఫెక్షన్ అవుతున్నప్పుడు వెంటనే డాక్టర్ ను సంప్రదించాలని సూచించారు. డాక్టర్ సౌమ్య ప్రియ మాట్లాడుతూ, రొమ్ములో ఉన్నటువంటి కణాలు సాధారణ రీతిలో కాకుండా అసాధారణ రీతి లో పెరగటం వలన, బ్రెస్ట్ క్యాన్స ర్ వస్తుంటుందని, అలాగే మొద టగా రొమ్ములోని పాలు ఉత్పత్తి చేసే నాళాలలో ఈ క్యాన్సర్ కణాలు మొదల వుతాయని, ఈ క్యాన్సర్ కణాలు క్రమక్రమంగా పెరగడంతోపాటూ లింప్ నోడ్స్ ద్వారా ఒకచోట నుండి మరో చోటకి పాకుతాయని, గతంలో ఫ్యామిలీలో ఎవరికైనా క్యాన్సర్ ఉండటం, ప్రసవం తర్వాత బాలింతలు విధిగా పిల్లలకి ఇవ్వాల్సిన చనుబాలు ఇవ్వకపోవటం, గర్భనిరోధక మాత్ర లు ఎక్కువగా వాడటం, ఋతుక్రమం సరిగ్గా జరగడం కోసం లేదా హార్మోన్స్‌ని కంట్రోల్ చేసే మెడిసిన్ వాడ టం లేదా ఉన్న ట్లుండి మెడిసిన్ వాడటం నిలిపివేయటం, లేటు పెళ్ళిళ్ళు, అలాగే 30 ఏళ్ల తర్వాత గర్భం దాల్చడం, ఊబకాయం ఉన్నవాళ్ళు కూడా బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉంటుందని తెలిపారు.పై కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ యం. టాటాబాయి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ధన, హెల్త్ సుపర్వై జర్ ప్రమీల, సంఘమిత్ర అరుణ, ఎఎన్ఎం లు సుబ్బలక్ష్మమ్మ, గిరిజ మరియు స్థానికులు పాల్గొన్నారు.

శ్రీసిటీలో ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర- సత్యవేడు: 10వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుని శ్రీసిటీ ఫౌండేషన్, తులసి ఆయుర్వేద ఆసుపత్రి సంయుక్తంగా మంగళవారం శ్రీసిటీలో నిర్వహిం చిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.శ్రీసిటీ పరిశ్ర మల ఉద్యోగులు,పరిసర గ్రామాల ప్రజలు వైద్య సేవలను వినియోగించుకు న్నారు.తులసి ఆయు ర్వేదిక్ ఆసుపత్రి వైద్యులు శివప్రసాద్ ఆధ్వర్యంలో వైద్యబృందం శిబిరంలో సేవలందిం చారు.200 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలతో పాటు సూచనలు, సలహాలు ఇచ్చారు. అవసరమైనవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.దీనిపై శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి స్పందిస్తూ ఈ ప్రాంతంలోని ప్రజల ఆరోగ్య భద్రతకు తాము ఎప్పుడూ పెద్దపీట వేస్తామన్నారు.ఆరోగ్య సంరక్షణ శ్రీసిటీ అభివృద్ధి లో కీలకమైన రంగాలలో ఒకటిగా పేర్కొన్నారు. ఆయుర్వే దానికి వున్న ప్రాముఖ్యత దృష్ట్యా సెప్టెంబర్ 23 ను జాతీయ ఆయుర్వేద దినంగా కేంద్రం గుర్తించిం దని,ఇకపై ఏటా శ్రీసిటీలో ఆయుర్వేద దినోత్సవాన్ని నిర్వహిస్తా మన్నారు .ఇందులో భాగంగానే శ్రీసిటీ మెడికల్ సెంటర్ ఆవరణలో శ్రీసిటీ ప్రతిని ధులు నిరీషా సన్నారెడ్డి, రమేష్ కుమార్,డాక్టర్ శివప్రసాద్ వివిధ ఔషధ మొక్కలు నాటి జాతీయ ఆయుర్వేద దినం ప్రాధాన్యతను తెలియచేశారు.వైద్య సేవలు పొందిన గ్రామస్థులు: ఈ సందర్భ ంగా నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. చికిత్సతో పాటు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.తమకు చేరువలో ఈ తరహా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు శ్రీసిటీ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వీధి విక్రయదారుల పట్ల వివక్ష లేకుండా చూడండి

- కమిషనర్‌కు సమాచార హక్కుల వేదిక కార్యదర్శి మురగారెడ్డి వినతి

విశాలాంధ్ర - పుత్తూరు : వీధి విక్రయదారుల పట్ల వివక్ష లేకుండా చూడాలని సమాచార హక్కుల వేదిక కార్యదర్శి మురగారెడ్డి అన్నారు. సోమవారం సమాచార హక్కుల వేదిక కార్యదర్శి మురగా రెడ్డి వీధి విక్రయదారులతో కలిసి మున్సిపల్ కమిషనర్ మంజునాథ్ గౌడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీధివిక్రయ దారుల వ్యాపారం చేస్తున్న స్థలంపై గుర్తులు ఏర్పాటు చేయాలని అన్నారు. పట్టణం మొత్తం మీద వీధివిక్రయదారులను గుర్తించి గుర్తింపు కార్డులు అన్నారు. భారత ప్రభుత్వం గెజిట్ వీధి వర్తకుల చట్టం అమలు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ గెజిట్లో ఉన్న విధంగా వీధివిక్రయదారుల నుండి రోజువారి రుసుము వసూలు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వీధివిక్రయదా రులను సంఘాలను ఏర్పాటు చేసి వారి వ్యాపారాలకు సబ్సిడీ లోను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హేమలత, నవీన్, గోపాల్, కాశీ, తిరుపాల్, అజయ్, అంకయ్య, రాణెమ్మ, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ మాసోత్సవాలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: మండలంలోని ఎర్రగుడిపాడు అంగన్వాడీకేంద్రంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ప్రగతి స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా పోషణ మాసోత్సవాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి సంస్థ మండల కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ల్లోని గర్భవతులు, బాలింతలు, మహిళలు ఇంటి ఆవరణంలో పెరటి తోటలను పెంచుకోవాలని చౌకగా లభించే ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు, పెరటితోటల్లో లభించే తోటకూర, బీర, చిక్కుడు, గోంగూర వంటివి తప్పక తీసుకోవాలన్నారు. అంగన్వాడీ టీచర్ లీలమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. మహిళా శిశు సంక్షేమశాఖ కార్యదర్శి ప్రియదర్శిని మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సహాయకురాలురాజీ,గర్భిణీలు,బాలింతలుతదితరులు పాల్గొన్నారు.

శ్రీ సంతోషిమాతా దేవాలయంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర - చంద్రగిరి: శ్రీ శ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవాలంలో వెలసిన శ్రీ సంతోషిమాత ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు 23.09.25 వ తేదీ నుండి 02.10.25 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త యారాశి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. 23.09.25 వ తేదీ నుండి ప్రతి రోజు సాయంత్రం 6.00 గం.లకు సహస్ర నామార్చన నిర్వహించబడుతుందన్నారు. 23.09.25 వ తేదీ నుండి 10 రోజులు వరుసగా సంతోషిమాత, పార్వతి దేవి, అన్నపూర్ణాదేవి, లలితాదేవి, గాయత్రి, దుర్గాదేవి, సరస్వతి దేవి, చండి దేవి, లక్ష్మీదేవి, రాజరాజేశ్వరి దేవి, అలంకరణతో ఈ సహస్రనామార్చన నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. 29.09.25 వ తేదీ విద్యార్థులచే సరస్వతీ పూజ, 02.10.25 వ తేదీ గురువారం విజయదశమి సందర్భ ంగా సాయంత్రం ఏడు గంటలకు అమ్మవారి ప్రాకారోత్సవం, ఊంజలసేవ నిర్వహించి పది రోజులపాటు నిర్వహించిన సహస్ర నామార్చన కుంకుమను భక్తులకు ప్రసాదంగా ఇవ్వబడుతుంద న్నారు. ఈ పది రోజులు పాటు జరిగే పై కార్యక్రమాలలో పాల్గొనదలచిన వారు ఉదయం 1500, సాయంత్రం 1100 రూపాయలు చెల్లించి పూజలో పాల్గొన వచ్చునని ఆలయ అర్చకు లు ఆర్. శివకుమార్ శర్మ తెలిపారు. శ్రీ సంతోషిమాత శరన్నవ రాత్రి ఉత్సవాలు సందర్భంగా మొదటి రోజు మంగళవారం ఉదయం అభిషేకం మరియు సహస్రనామా ర్చన నిర్వహించారు. ఉభయ దాతలుగా ఎం.సీతారామ రెడ్డి, ఓంకార్ భరద్వాజ్, కె.మునికృష్ణారెడ్డి,పి.మునిచంద్రవారికుటుంబసభ్యులు పాల్గొన్నారు.

గాయత్రి దేవి అలంకరణలో నైనేరమ్మ

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండ పరిధిలని డిఎం పురం పంచాయతీ పాత దేరా కండిగాలో నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా మంగళవారం భక్తులకు గాయత్రి దేవి అవతారంలో దర్శనమిచ్చారు.ఉభయదారులుగా బెంగళూరు కు చెందిన గుత్తి బొబ్బిలి, ప్రమీల దంపతులు వ్యవహరించారు. జి.గిరిబాబు, భారతి దంపతులు ఉంజల్ సేవకు 3500 రూపాయలు విలువ చేసే గొలుసు వితరణ చేశారు. వివిధ గ్రామాల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం ఉంజల్ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బుర్రా ఆనందుడు, బొబ్బిలి, హరినాధరాజు, భాస్కర్, డి. ప్రకాష్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

రేపు ప్రత్యేక విద్యుత్ అదాలత్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలోని ధర్మరాజుల ఆలయం సమీపంలో ఉన్న డీఈఈ కార్యాలయం వద్ద గురువారం ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తి సబ్‌డివిజన్ పరిధిలోని శ్రీకాళహస్తి, తొట్టంబేడు, బీఎన్‌కండ్రిగ, రూరల్ డివిజన్‌లోని శ్రీకాళహస్తి రూరల్, కేవీబీపురం, ఏర్పేడు మండలాలకు సంబంధించిన ప్రత్యేక విద్యుత్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశ్రాంత మిడ్డి శ్రీనివాస ఆంజనేయమూర్తి చైర్‌పర్సన్‌గా, సభ్యులుగా మధుకర్, స్వతంత్ర సభ్యులుగా విజయలక్ష్మి హాజరు కానున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగాదారులుపరిష్కారం కాని సమస్యలు ఏవైనా ఉంటే ఈ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

విశాలాంధ్ర -తొట్టంబేడు: తొట్టంబేడు మండలం లింగమనాయుడుపల్లికి చెందిన కె.శివకుమార్ కు మంగళవారం బొజ్జల రిషితారెడ్డి రూ.4,76లక్షల ముఖ్యమంత్రి మంత్రి సహాయనిధిని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సహాయనిధి పేదలకు వరమని రిషితారెడ్డి ఈ సందర్భంగా చెప్పారు. చెక్కు అందచేసిన రిషితారెడ్డికి శివకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బాలాజీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహార మహోత్సవాలు

విశాలాంధ్ర - తడ : తడ మండల పరిధిలోని బోడి లింగాలపాడు అంగన్వాడి కేంద్రం నందు మంగళవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికార మహోత్సవ వేడుకలు నిర్వహించారు సిడిపిఓ జ్యోతి కిరణ్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అధిక పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని గర్భవతులు బాలింతలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చిన్నపిల్లల పోషణ పట్ల శ్రద్ధ వహించాలని గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ జ్యోతి కిరణ్ అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భద్రత మా హామీ : పుత్తూరు పోలీసుల విజ్ఞప్తి

విశాలాంధ్ర - పుత్తూరు : దసరా సెలవుల సందర్భంగా ఊర్లకు బయలుదేరే పుత్తూరు పట్టణ, గ్రామీణ ప్రజలు తమ ఇళ్ల భద్రతపై ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకో వాలని పుత్తూరు ఎస్.ఐ ఓబయ్య విజ్ఞప్తి చేశారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రజల భద్రత మా మొదటి కర్తవ్యం. దొంగతనం జరిగిన తరువాత ఇబ్బంది పడటం కన్నా, ముందే జాగ్రత్తలు తీసుకోవడం మేలుం. మీరు పోలీసులకు సమాచారం ఇచ్చిన వెంటనే మేము స్పందిస్తాం అని భరోసా కల్పించారు. ప్రధాన సూచనలు : ఇంట్లో విలువైన వస్తువులు ఉంచకుండా వెంట తీసుకెళ్లండి లేదా బ్యాంకు.లాకర్‌లో. భద్రపరచు కోండి.ఇల్లు తాళాలు వేసి బయలుదేరే ముందు సమీప పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వండి.పొరుగువారికి తెలియజేయండి. అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు ఫోన్ చేయండి. దసరా సెలవు పది రోజులపాటు వాచ్‌మెన్ లేదా బంధువుల సహకారాన్ని పొందండి.ప్రజల భద్రత కోసం పోలీసులు అని ఎస్సై తెలిపారు. మీ సహకారంతోనే పండుగలు ప్రశాంతంగా, ఆనందంగా జరుగుతాయి అని ఆయన అన్నారు.దసరా భద్రతా కవచం ప్రజలకు పోలీసుల హామీ

మెడికల్ షాపులపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - పుత్తూరు : పుత్తూరు పట్టణంలో మంగళవారం ఉదయం నుంచి దాదాపు పది మెడికల్ షాపులపై తిరుపతి డ్రగ్ ఇన్స్పెక్టర్ రీతు ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా మెడికల్ షాపు యజమానులకు పలు సూచనలు చేశారు. మందులు విక్రయించే ప్రతీసారి. వినియో గదారులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, కాలం చెల్లిన మందులను ఎప్పటికప్పుడు తొలగిస్తూ చెక్ చేసుకోవాలని, షాపు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. షాపులో ఎల్లప్పుడూ రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.అలాగే డాక్టర్ అనుమతి లేకుండా ఏ విధమైన మందులు విక్ర యించరాదని, ముఖ్యంగా మత్తు మందులు లేదా అనుమతి లేని మందులు కొనుగోలు చేయరాదని, విక్రయించరాదని,అదే విధంగా ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం జీఎస్టి తగ్గిన కారణంగా మందుల ధరలను తగ్గించి అమ్మాలని డ్రగ్ ఇన్స్పెక్టర్ సూచించారు.

బోయకొండ గంగమ్మ అమ్మవారి సేవలో స్టేట్ చైర్మన్

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ సేవలు ఆంధ్రప్రదేశ్ బీసీ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ నాగేశ్వర్ నాయుడు బోయకొండ ఆలయ ఈవో ఆలయ సాంప్రదాయ ప్రకారం సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు అన్నమయ్య జిల్లా కే విశ్వనాథ్ ఎం వేణు గోపాల్ దిగుపల్లి పంచాయతీ తెలుగుదేశం నాయకులు శివన్న రామకృష్ణ మల్లికార్జున మిట్టపల్లి రెడ్డప్ప కుటుంబ సభ్యులు అర్చకులు గంగిరెడ్డి కృష్ణప్ప సుధాకర్ బాబు దాము వశిష్ట వేద పండితులు గోవర్ధన ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఉద్యోగ సర్వీసు రిజిస్టర్ ఇప్పించండి

విశాలాంధ్ర -చిత్తూరు: పెన్షన్ పెంపుదల కోసం ఉద్యోగ సర్వీస్ రిజిస్టర్ ఇవ్వాలని చిత్తూరులోని తపోవనం ఆశ్రమ పాఠశాల యాజమాన్యం చుట్టూ ఎన్నో ఏళ్లుగా తిరుగుతున్నా ఇవ్వడం లేదని విశ్రాంత ఉపాధ్యాయుడు నారాయణరెడ్డి ఆరోపించారు. చిత్తూరు ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను చిత్తూరులోని తపోవనం ఆశ్రమం పాఠశాలలో 1973 నుండి 1984 వరకు పనిచేశానని చెప్పారు. 1984 డీఎస్సీలో ఉద్యోగం సాధించి పదవి విరమణ చెందానని చెప్పారు. తపవనం పాఠశాల నుండి జడ్పీ సర్వీస్ కు వచ్చేందుకు సర్వీస్ రిజిస్టర్ ఇవ్వలేదన్నారు. సర్వీస్ రిజిస్టర్ లేకపోవడంతో గత సర్వీసు ద్వారా రావాల్సిన లబ్ధిని కోల్పోతున్నానని ఆవేదన చెందారు. ప్రస్తుతం తక్కువగా పింఛన్ వస్తుందని.. పూర్వ సర్వీసు రిజిస్టర్ అందితే పెన్షన్ పెరుగుదలకు అవకాశం ఉంటుందన్నారు. అధికారులు స్పందించి సర్వీస్ రిజిస్టర్ అందించేలా చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి వైద్యాధికారి

విశాలాంధ్ర - ఎస్.ఆర్.పురం: మండలం లోని నెలవాయి సచివాలయం పరిధిలో ప్రత్యేక వైద్య శిబిరం మంగళవారం వైద్యాధికారి సమమా రెహమాన్ మహిళలకు ప్రభుత్వ అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. స్వస్థనారి స్వశక్తి అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.సర్పంచ్ జయలక్ష్మి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో వైద్యాధికారుల పర్యవేక్షణలో వైద్య సిబ్బంది రోగులను పరీక్షించి ఉచిత మందులు అందజేశారు. సుమారు 250 మంది రోగులు ఈ శిబిరం ద్వారా లబ్ధి పొందారు.అలాగే అంగన్వాడీ కార్యకర్తలు ప్రత్యేకంగా పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు గంగాదేవి, శ్రీనివాసులు రెడ్డి, తిరుమలయ్యతో పాటు సిబ్బంది వైష్ణవి, కోటేశ్వరి, పూజిత, లోకేశ్వరి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, 104 సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాలలో చోరీలకు పాల్పడిన ముగ్గురు అరెస్ట్

రూ. 32 వేలు నగదు స్వాధీనం

విశాలాంధ్ర - వి. కోట: మండలంతో పాటు వివిధ ప్రాంతాలలోని ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్న కర్నాటక ప్రాంతానికి చెందిన ముగ్గురు దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 32 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే ఈ నెల 8 వ తేది రాత్రి బంగ్లావూరు గ్రామంలో ని బాట గంగమ్మ ఆలయంలో గుర్తు తెలియని దొంగలు హుండి పగలగొట్టి నగదు ఎత్తుకెళ్లారు. ఆలయ కమిటీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అర్బన్ సిఐ సోమశేఖర్ రెడ్డి అయితే సోమవారం రాత్రి వి. కోట కే.జి.ఎఫ్ రోడ్డులో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా వెళుతున్న కర్నాటక ప్రాంతానికి చెందిన రాజశేఖర్ (బుడ్డు) వెంకటేష్, సోమ లను అదుపులోకి తీసుకున్న ఎస్. ఐ. జావెద్ బాషా వారిని విచారించగా వారు ఆలయాల్లో చోరీలకు పాల్పడే వారని ఇదే నెల పదమూడవ తేదిన బైరెడ్డిపల్లి మండలం కడపనత్తం గ్రామ సమీపంలో ని నల్ల గుండ్రాయస్వామి ఆలయంలో సైతం చోరీ చేసినట్లు తేలిందన్నారు. అనంతరం వారివద్ద నుండి ముప్పై రెండు వేల నగదును రికవరీ చేసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్



విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం బేలుపల్లి పంచాయతీ పరిసరాలలోని పొలాల వద్ద పేకాట ఆడుతున్న నలుగురిని పలమనేరు రూరల్ సిఐ పరిశురాముడు ఆదేశాల మేరకు బైరెడ్డిపల్లి పోలీసు వారు అదుపులోకి తీసుకోవడం జరిగినది.వీరి వద్ద నుండి 9300 /- సీజ్ చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుచుతున్నట్లు వారు తెలియజేశారు.

పీ-4 పై శిక్షణా కార్యక్రమం: ఎంపీడీవో

విశాలాంధ్ర - వి. కోట... మండలంలోని అన్ని సచివాలయాల సిబ్బందికి పీ 4 పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఉదయం పది గంటలకు జరిగే కార్యక్రమంలో మండలంలోని అన్ని సచివాలయాల సిబ్బంది పాల్గొనాలన్నారు.

ఆశా కార్యకర్తలకు పనిభారం తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-పుత్తూరు : ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఎస్ఆర్ పురం ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ఆ యూనియన్ నాయకురాళ్లు చంద్రకళ అధ్యక్షతన ఎస్ఆర్ పురం ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈరోజు ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ఉన్న ప్రజలని వ్యాధుల పైన అవగాహన కల్పిస్తూ ఆరోగ్య పరంగా అప్రమత్తం చేస్తూ గర్భవతులను మరియు ఇతర కారణాల వలన అనారోగ్యంగా ఉన్నవారిని పర్యవేక్షిస్తూ పనిచేశా కార్యకర్తలకు వేతనాలు పెంచాలని అనేక పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరం. అనంతరం ఎస్ఆర్ పురం తాసిల్దార్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఏం ఆర్ ఓ మాట్లాడుతూ ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లాసహాయ కార్యదర్శి చంద్ర కళ ఏఐటీయూసీ జీడీ నెల్లూరు కార్యదర్శి గోవిందస్వామి, నియోజకవర్గ నాయకులు మోహన్ ఆశా వర్కర్స్ యూనియన్ ఎస్ఆర్ పుర నాయకులు కోకిల బుజ్జి జ్యోతి ఏ ఐ టి యు సి నాయకులు మల్లీశ్వరి ఇందిరా మంజుల పాల్గొన్నారు

ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - పుత్తూరు : పుత్తూరు ప్రభుత్వ ఎస్ఆర్ఎస్ జూనియర్ కళాశాలలో మంగళవారం హెచ్ఐవి,ఎయిడ్స్ పై ప్రచార కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హెచ్ఐవి వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి బాధితుల పట్ల వివక్ష లేకుండా సమాజంలో కలిసిమెలిసి జీవించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, స్టెప్స్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కలైవాణి, ఔటరీచ్ కార్యకర్త భువనేశ్వరి, అరుళ్, సహ విద్యా మార్గదర్శకులు నిర్మల, లావణ్య, నరేష్, ప్రియ, రాజేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర- పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం శ్రీ స్వామివారి అను బంధం దేవాలయమైన శ్రీ మణికంఠేశ్వర స్వామి వారి ఆలయం నందు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఈరోజు రెండవ రోజు లక్ష్మి దేవి అలంకారంలో దర్శనం ఇచ్చిన అమ్మవారు, అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు పూజలు నిర్వహించి తరువాత రాత్రికి గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుంది.

సరస్వతీ శిశు మందిర్‌లో ఘనంగా దసరా ఉత్సవం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధి లో ఉన్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో దసరా ఉత్సవం విద్యార్థులు, మాతాజీలు కమిటీసభ్యుల అందరూ కలిసి ఘనంగా నిర్వహించారు.పూజ కార్యక్రమం అనంతరం పిల్లలు కోలాటం మరియు అమ్మవారి వేషధారణలతో,నృత్యాల తో అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు చాగణం భక్తవత్సలయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి పాఠశాలలో పిల్లలకు మన పండుగలు,సంప్రదాయాల గురించిన అవగాహన కలుగజేయాలన్నారు.పిల్లల దైవభక్తి,గురుభక్తి,దేశ భక్తి కలిగి ఉండాలన్నారు.సమితి కార్యదర్శి మంగిరెడ్డి మాట్లాడుతూ నేటి తరం పిల్లలకు సంస్కృతి సంప్రదాయాల పట్ల అవగాహన తగ్గుతుందని,పాఠశాల స్థాయి నుండి అహగాహన కలిగించాల్సిన బాధ్యత టీచర్లపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ వేడుకలు

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలోని పాపసముద్రం గ్రామపంచాయతీ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూపర్వైజర్ తోయజాక్షి, సిపిడిఓ శ్యామ్ సుగుణ కుమారి, గుడిపాల వైద్య అధికారి, పాపసముద్రం సచివాలయ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిడిఓ శ్యామ్ సుగుణ కుమారి మాట్లాడుతూ, చిన్నపిల్లలకు పోషక ఆహార ప్రాధాన్యం గురించి వివరించారు. అలాగే గర్భిణీ లు గర్భధారణ సమయంలో తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని, దాంతో శిశువు ఆరోగ్యంగా జన్మిస్తాడని సూచించారు. పోషణ విలువలను పెంపొందించడం, ప్రతి ఇంటిలో ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు రాణి, జమున, సరిత, గాయత్రి, గోవిందమ్మతో పాటు ఆశా వర్కర్లు, హెల్పర్లు, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

దళిత ప్రాణాలంటే అధికారులకు అంత అలుసా

విశాలాంధ్ర - గంగవరం : దళిత మణెమ్మ కుటుంబం పట్ల సోమవారం గంగవరం తాసిల్దార్, గంగవరం సీఐ నడుచుకున్న తీరుకు నిరసనగా మంగళవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ గౌరవ అధ్యక్షులు ఓబుల్ రాజు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నూరు ఈశ్వర్ మాట్లాడుతూ మండలం, బూడిది పల్లి లో ఒక దళిత కుటుంబం గత 60 సంవత్సరములుగా ఉంటున్న స్థలాన్ని పెత్తందారుల మెప్పుకోసం తాసిల్దారు మరియు సిఐ గారు నడుచుకున్న తీరు చాలా బాధాకరం ఉన్నారు. జెసిపి తో వారు ఉంటున్న షెడ్డును తోసేస్తుంటే నరసింహులు భార్య మణెమ్మ పురుగుల మందు తాగి ఆత్మహత్య పురుగుల మందు తాగి స్పృహ తప్పి పడిపోతే ఆమె ప్రాణాలను రక్షించడానికి ఏమాత్రం సహాయం చేయకపోగా ఆమెను పక్కకి లాగే పారేస్తూ షెడ్యూల్ నేలమట్టం చేయడం చాలా బాధాకరమని అన్నారు పెత్తందారులకు కొమ్ము కాస్తున్న తాహశీల్దార్, పోలీస్ అధికారుల పై చర్యలు తీసుకోవాలి.దళిత మణెమ్మ కు న్యాయం చేయాలని,బూడిదపల్లెలో అగ్రవర్ణాల నుంచి దళితులకు మాన ప్రాణ రక్షణ కల్పించాలి. అగ్రవర్ణాలు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములు దళితులకు అప్పగించాలని ధర్నా చేసారు.

రోడ్డు నిర్మాణానికి స్థలం పరిశీలించిన ఎంపీడీవో

విశాలాంధ్ర - కుప్పం : శివరామపురం గ్రామపంచాయతీలోని ఒడ్డువంక ఎస్టీ కాలనికి మంజూరైన సిసి రోడ్డు నిర్మాణం కొరకు స్థలాన్ని ఎంపీడీవో ఏ.పి.ఆర్. కుమార్ పి.ఆర్ ఎ ఈ నాగేంద్ర తో కలిసి పరిశీలించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గత నెలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒడ్డువంక ఎస్టీ కాలనీలో సర్వే నిర్వహించి ప్రజల అవసరాలను గుర్తించి మంజూరు చేయడం జరిగినదన్నారు.

ముక్కంటి సేవలో విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం మధ్యప్రదేశ్ విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుప్పల వెంకటరమణ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదే విధంగా స్వామి అమ్మవార్ల జాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఈవో మోహన్, విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం, ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఏపీఆర్వో రవి, స్థానిక కోర్టు పర్యవేక్షకులు రవి, పాల్గొన్నారు.

రాహు-కేతు పూజల్లో రైల్వే అధికారి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో మంగళవారం దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజరు ఉదయ్ నాథ్ కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. అంతకు మునుపు ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికారు. రాహు-కేతు పూజల అనంతరం స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. మృత్యుంజయ స్వామి సన్నిధిలో ఆలయ వేదపండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు, జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో ఏఈవో మోహన్, ఏపీఆర్వో రవి పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై బీజేపీ సంబరాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడంతో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకాళహస్తిలో సంబరాలు జరిగాయి. పట్టణంలోని బేరివారి మండపం నుంచి ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. నరేంద్ర మోదీ నిర్మలా సీతారామన్ ఫోటోలకు పాలాభిషేకం నిర్వహించారు. జీఎస్టీ తగ్గడం వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరు గుతుందని నాయకులు అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, మాజీ ఉపాధ్యక్షురాలు కండ్రిగ ఉమ, పార్టీ నాయకులు రమేష్ బాబు మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి, శైలజ, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

బోయకొండ గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పణ

విశాలాంధ్ర - చౌడేపల్లి : దసరా ఉత్సవాల సందర్భంగా మొదటి రోజున, చిత్తూరు జిల్లాలో ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానము నందు 23-09-2025 నుండి 02-10-2025 వరకు జరుగుచున్న దసరా మహోత్సవము 2025 సందర్భముగా మొదటి రోజు అనగా 23-09-2025 వ తేదీన శ్రీ అమ్మవారు బాలత్రిపుర సుందరీ దేవి అలంకారములో భక్తులకు దర్శన మిచ్చినారు. ఈ రోజు ఉభయదారులుగా 1) శ్రీ జీవన్ ప్రకాష్ ఫ్యామిలీ, పిల్లరి ఏజెన్సీస్, చౌడేపల్లి వారు, 2) గీతాదేవి బలరామ్, భవాని జువెల్లర్స్, పుంగనూరు వారు, 3) శ్రీమతి శిల్పా ముకేష్, మహా లక్ష్మి ఏజెన్సీస్, పుంగనూరు వారు, 4) శ్రీ ఒంటిమిట్ట నాయునివారు ఉభయదారులుగా పాల్గొన్నారు. ఉభయదారులతో గణపతి హోమము, చండీ హోమము నిర్వహించినారు. దసరా మహోత్సవములకు నేడు పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి చల్లా రామచంద్ర రెడ్డి వారి కుటుంబ సభ్యులతో విచ్చేసి శ్రీ అమ్మవారికి పట్టు వస్త్రములు సమర్పించినారు. ఈ కార్యక్రమములో దేవస్థాన కార్యనిర్వహణాధికారి, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొని వారికి తీర్థ ప్రసాదములు అందజేసి శ్రీ అమ్మవారి దర్శన భాగ్యము కల్పించారు.

కోట్ల రూపాయల విలువచేసే చెరువులు కబ్జాకు గురవుతున్నాయి రక్షించండి

విశాలాంధ్ర - వెంకటగిరి : తిరుపతి జిల్లా వెంకటగిరి మునిసిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ మరియు వెంకటగిరి నియోజకవర్గ వై.యస్. ఆర్.సి.పి.పార్టీ ఆర్.టి.ఐ.విభాగపు అధ్యక్షుడు ఆరి శంకరయ్య, ఈ రోజు అనగా 23-09-2025న 14వ వార్డు నందు పర్యటించడం జరిగింది. ధర్మపురం మడుగు స్వామి ఇంటి పక్కన గల గుంత ఏర్పడి నీటితో నిండి ఉండడం వలన, ప్రజలు ప్రమాదాలకు గురి అవుతున్నారు. 13వ వార్డులో అంకమ్మ గుడి ప్రక్కన గల కల్వర్టు అసంపూర్తిగా నిర్మించడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రెండు ప్రాంతాలను మునిసిపల్ కమిషనర్ పరిశీలించి తగుచర్యలు తీసుకొనవలసినదిగా కోరుతున్నాను. అమ్మవారిపేట చెరువు సర్వే నెం .215 లో 36 ఎకరాల 10 సెంట్లు. ఈ ప్రాంతంలో 1ఎకరా 5 కోట్ల రూపాయిల వరకు ధర ఉంది. అయితే ఈ స్థలం ఆక్రమణలకు గురిఅవుతుంది. కలివేలమ్మ దేవాలయం దగ్గర బ్రిడ్జి, కాశీపేట బోసుబొమ్మ దగ్గర గల బ్రిటిష్ కాలంనాటి బ్రిడ్జి, కాశీతోట శివాలయం దగ్గర కొత్తగా బ్రిడ్జిల ఏర్పాటు గురించి మున్సిపల్ కమిషనరు కి మరియు మున్సిపల్ చైర్పర్సన్ నక్క భానుప్రియ కి అర్జీ ఇవ్వడం జరిగినది. ఈ నాలుగు పనులను మున్సిపల్ అజెండాలో చేర్చమని చైర్పర్సన్ నక్క భానుప్రియను, మున్సిపల్ కమిషనరును కోరడం జరిగినది. 13వార్డు ఆనందపురం నందు విద్యుత్ తీగలు రోడ్డుకు నాలుగు అడుగుల ఎత్తులో చేతికి అందేలాగా ఉన్నాయి అని నేను 6నెలల క్రితం ఏ.డి కి సమస్యను తెలుపడం జరిగినది. ఈ విషయం గురించి న్యూస్ పేపర్లో వచ్చినా తరువాత ఏ.ఈ , లైన్ ఇన్స్పెక్టర్ పరిశీలించి, నెల లోపల సమస్యను పరిష్కరిస్తాం అని తెలిపారు. ఈ సమస్యను గురించిన ఆన్లైన్ అర్జీని సమస్యను పరిష్కరించకనే, పూర్తి చేసినట్లు ఆన్లైన్లో ఉంచారన్నారు.

ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటిన బిజెపి నాయకులు, ఎంపీపీ

విశాలాంధ్ర - వెంకటగిరి : దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు సేవా కార్యక్రమాలు జరపమని రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ ఎస్ ఎన్ నాయుడుఆధ్వర్యంలో నేడు ఎండిఓ కార్యాలయ పరిసరాల నందు స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటడం కార్యక్రమాన్ని నిర్వహించి అనంతర మోడీ పాలన ద్వారా అన్ని వర్గాల పేద ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినారని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినదని నియోజకవర్గ కన్వీనర్ శ్రీ ఎస్ ఎన్ నాయుడు వెంకటగిరి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు తంబిరెడ్డి తనుజ పలు విషయాలు తెలియజేసినారు అనంతరం తుపాకుల వెంకటేశ్వర్లు అఖిల భారత సంచార జాతుల అభివృద్ధి మండలి రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ . నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా పదవి చేపట్టిన నాటి నుంచి పేదలకు ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకం ద్వారా జీరో బ్యాలెన్స్ బ్యాంక్ ఖాతాలు ఏర్పాటు చేయు సదుపాయాలు కల్పించినారు. 2014 శ్రీ నరేంద్ర మోడీ గారు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా ఉన్నటువంటి సంచార జాతులు యొక్క స్థితిగతులు అధ్యయనం చేయుట కొరకు బిక్కు రాంజీ ఇదాతే గారిని కమిషన్ చైర్మన్ గా ఏర్పాటు చేసి కమిషన్ ఇచ్చిన నివేదికలోని సూచనల ప్రకార సంచార జాతులు వారు ఆర్థిక అభివృద్ధి చెందుట కొరకు కేంద్రంలో డివిఎన్టి బోర్డు ఏర్పాటు చేసి బోర్డు ద్వారా" సీడ్" ప్రత్యేక పథకలు 90 శాతం సబ్సిడీతో ప్రత్యేక క్యాస్ట్ సర్టిఫికెట్ ద్వారా ఆన్లైన్ నందు నమోదు చేసుకుని పొందు విధముగా రూపకల్పన చేసి ప్రవేశపెట్టి ఉన్నారు.

రెండో రోజు నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విజయదశమి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజైన మంగళవారం అమ్మవారి ఆలయాలు భక్తులతో నిండిపోయాయి. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు,అభిషేకాలు, కార్యక్రమాలు జరిగాయి. శ్రీకాళహస్తి ఆలయంలోని జ్ఞాన ప్రసూనాంబ సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిగాయి. కొండపై ఉన్న కనక దుర్గమ్మకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఏడు గంగమ్మల గుడిలో అమ్మవారికి బ్రహ్మచారిణి అలంకారం చేశారు. ముత్యాలమ్మను బాలా త్రిపుర సుందరిగా అలంకరించడం జరిగింది. పొన్నా, చాముండేశ్వరి, కరుమారియమ్మ, శీతలాంబ, త్రిశూలాంబ, బంగారమ్మ ఆలయాలలో కూడా ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధితునికి చెక్కు అందజేత

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని ముద్దనపల్లి గ్రామ పంచాయతీ కి చెందిన నవీన్ కుమార్ కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సుమారు 3లక్షల ఆరు వేల రూపాయల చెక్కును టీడీపీ నాయకులు అందజేశారు ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ ప్రాంగణంలో బాధితునికి అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు అన్ని విధాలుగా ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇందులో భాగంగా వివిధ రకాల జబ్బులతో అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులు అందజేయడం తో వారికి ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ మండల అధ్యక్షులు ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, మాజీ సర్పంచులు సీతాపతి, మహ్మద్ రఫీ, వైస్ ఎంపీపీ వెంకట్రామే గౌడు, సురేష్, బాలు, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హీ సేవా 2025 పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: స్వచ్ఛత హీ సేవా - 2025 కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఆర్డబ్ల్యూఎస్ అధికారి నరేంద్ర కుమార్, డిపిఓ సుశీల దేవి, ఎమ్ఐ ఎస్ మోహన్ రాజా తో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రతిరోజు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు జరుగుతాయని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులు ప్రతిరోజు చేతులు పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని, అలాగే గ్రామ మండల స్థాయిలో పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచేలా చూసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో పెద్ద మొత్తంలో పేరుకుపో యిన వ్యర్థాల స్థలాలు గుర్తించి వాటిని ప్రజలందరూ సహకారంతో శుభ్రంగా చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవోలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, విద్యార్థులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

శ్రీవారికి అష్టలక్ష్మీ చంద్రవంక కంఠి విరాళం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తెలంగాణ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తిరుమల శ్రీవారికి రూ.60 లక్షలు విలువైన 535 గ్రాముల అష్టలక్ష్మీ చంద్రవంక కంఠిని మంగళవారం విరాళంగా అందించారు. ఈ మేరకు ఆయన శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరిలకు ఆభరణాన్ని అందజేశారు.

శ్రీ కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

- ఆగమోక్తంగా యాగశాలలో వైదిక క్రతువులు నిర్వహణ
- తిరుచ్చి వాహనంపై శ్రీవారి సర్వ సేనాధిపతి విశ్వక్సేనులు

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. అంకురార్పణం సందర్భంగా ఉదయం 4.30 గంటలకు సుప్రభాతంతో స్వామి వారిని మేల్కొలిపి, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహించారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు పుణ్యాహవచనం, మత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం అనంతరం శాస్త్రోక్తంగా బ్రహ్మోత్సవాలకు అంకురార్పణం నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల వ్యవస్థాపక ధర్మకర్త చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి, మంజుల దంపతులతో పాటు తుడా మాజీ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పలువురు గ్రామ పెద్దలు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. తిరుచ్చిపై విహరించిన విశ్వక్సేనులుశ్రీవారి సర్వసేనాధిపతి విశ్వక్సేనుల వారు స్వామి వారికి జరిగే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను తిరుచ్చి వాహనంపై విహరిస్తూ పర్యవేక్షించారు. యాగశాలలో జరిగిన వైదిక క్రతువులకు ముందుగా విశ్వక్సేనుల వారిని తిరుచ్చి వాహనంపై కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారు వాహనాలపై విహరించే అన్ని వీధుల్లో ఊరేగించారు.భక్తులకు అన్నప్రసాదాలు బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. వాహనసేవల సమయంలో భక్తులకు అన్న ప్రసాదాలు, మజ్జిగ, పాలు, తాగునీరు అందించనున్నారు. ఉత్సవాల్లో ఏదేనీ అనారోగ్య సమస్యలు వచ్చినట్లయితే భక్తులకు వైద్యసేవలు అందించేందుకు వీలుగా ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేశారు.భక్తులను ఆకట్టుకునేలా అలంకరణలుబ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి ఆలయం, పరిసర ప్రాంతాల్లో భక్తులను ఆకట్టుకునే విద్యుత్, పుష్పాలంకరణలు ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల్లో 9 రోజుల పాటు అలంకరణకు సంబంధించి మొత్తం 3 టన్నుల పుష్పాలను వినియోగించనున్నారు. ఇందులో సంప్రదాయ పుష్పాలతో పాటు పరిమళభరిత పత్రాలు ఉన్నాయి. వాహనసేవల్లో స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించనున్నారు. గ్రామ శివార్లలో దేవతామూర్తుల విద్యుత్ కటౌట్లు భక్తులను ఆకర్షిస్తున్నాయి.నేడు ధ్వజారోహణంఈనెల24వ తేదీ బుధవారం సాయంత్రం 6గంటలకు జరిగే ధ్వజారోహణంతో శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు అధికారికంగా ప్రారంభం కానున్నాయి. సాయంత్రం 5.30 గంటల నుంచి 6గంటల మద్యన మీనలగ్నంలో ధ్వజారోహణ ఘట్టాన్ని సంప్రదాయ బద్ధంగా నిర్వహించనున్నారు. అదేరోజు రాత్రి 7 నుండి 9 గంటల వరకు పెద్దశేష వాహనంపై స్వామివారు విహరిస్తారు.

శ్రీవారి సేవకులు భగవద్బంధువులు : టీటీడీ చైర్మన్

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: తిరుమలలో భక్తులకు సేవలు అందిస్తున్న శ్రీవారి సేవకులు భగవద్బంధువులు అని టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు అన్నారు.తిరుమలలోని ఆస్థాన మండపంలో బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సేవలందించేందుకు వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన శ్రీవారి సేవకులతో చైర్మన్ మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి సేవకులంటే తనకు ఎంతో గౌరవమని పేర్కొన్నారు. తాను ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసిన ప్రతిసారి శ్రీవారి సేవకుల గురించే ప్రస్తావిస్తానని తెలిపారు.దేశంలోని ఎంతోమంది ప్రముఖులు శ్రీవారి సేవ చేసేందుకు ఉత్సాహం చూపిస్తున్నారని చెప్పారు. తిరుమలకు విచ్చేసే భక్తుల్లోనే భగవంతుడు ఉన్నాడని, వారికి సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్లేనని తెలిపారు.ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాలతో శ్రీవారి సేవను మరింత బలోపేతం చేస్తామని అన్నారు. శ్రీవారి సేవా విభాగం పదింతలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.శ్రీవారి సేవకుల సేవా కాలం ముగిసిన అనంతరం వారు భక్తులకు అందిస్తున్న విశేష సేవలకుగాను మరింత మెరుగైన స్వామివారి దర్శనానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలోనే ఈ విషయంపై బోర్డు సమావేశంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు.టీటీడీ బోర్డు సభ్యులు నరేష్‌కుమార్ మాట్లాడుతూ భక్తులకు సేవనందిస్తూ భగవంతుని కైంకర్యం చేస్తున్న శ్రీవారి సేవకులు ఎంతో అదృష్టవంతులన్నారు.తమ సందేశంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ భగవంతునికి భక్తునికి మధ్య అనుసంధానకర్తలుగా శ్రీవారి సేవకులు తమ సేవలు అమోఘంగా అందిస్తున్నారు. పని వేళలతో పని లేకుండా నిరంతరం భక్తుల సేవలో అహర్నిశలు శ్రమించే టీటీడీ ఉద్యోగులకు ప్రతి విభాగంలోనూ నేడు శ్రీవారి సేవకులు వెన్నుదన్నుగా ఉంటూ భక్తులకు సేవలందిస్తున్నారన్నారు. ముఖ్య నిఘా మరియు భద్రతాధికారి మురళీకృష్ణ శ్రీవారి సేవకుల సేవలు గణనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్వో ఫణి కుమార్ నాయుడు, సీపీఆర్వో డాక్టర్ టి.రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ..

విద్యుత్ జేఏసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: రాష్ట్ర విద్యుత్ జేఏసీ పిలుపు మేరకు విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి దశల వారీ ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం తిరుపతి సర్కిల్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు శాంతియుత మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. దాదాపు 500 మంది ఉద్యోగులు, కార్మికులు పాల్గొని తమ డిమాండ్లను బలంగా వినిపించారు.డిస్కం చైర్మన్ వి.దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాంట్రాక్టు కార్మికులకు రావలసిన పిఆర్సి బకాయిలు వెంటనే చెల్లించాలని, వారికి శాశ్వత నియామకాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జేఎల్ఎం గ్రేడ్ 2 కార్మికులను కూడా రెగ్యులర్ చేయాలని, రెగ్యులర్ ఉద్యోగులకు రావలసిన డిఎ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా 1993లో నియమించబడిన జేఎల్ఎంలకు ఉన్న జీతాల వ్యత్యాసాన్ని సవరించాలని, కార్మిక సంఘాలతో కుదిరిన ఎంఓయు ప్రకారం దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని మేనేజ్మెంట్‌ను హెచ్చరించారు. లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.డిస్కం కో-చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ, విద్యుత్ సంస్థలో జరుగుతున్న నష్టాలకు ఉద్యోగులు కారణం కాదని, మేనేజ్మెంట్ అవలంబిస్తున్న అనర్థక విధానాల వల్లే ఆర్థిక ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. ఉద్యోగులకు రావలసిన బకాయిలు న్యాయమైనవే అయినప్ప టికీ, ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు ఇవ్వడం వలన కార్మికులకు అన్యాయం జరుగుతోందని విమర్శించారు.డిస్కం కన్వీనర్ మురళీధర్ మాట్లాడుతూ, అనేక మంది ఉద్యోగులు యాజమాన్యం అనుమతి తీసుకొని చదువుకొని అర్హతలు సాధించినప్పటికీ, వారిని జూనియర్ ఇంజనీర్లు, జూనియర్ అసిస్టెంట్లుగా మార్చి నియమించకుండా ఓఅండ్ ఎం కార్మికులుగా ఉంచడం పెద్ద అన్యాయం అని అన్నారు. డిస్కం వైస్ చైర్మన్ జయరాం మాట్లాడుతూ, వారం రోజులుగా జరుగుతున్న ఆందోళన కార్యక్రమాలపై మేనేజ్మెంట్ ఎటువంటి శ్రద్ధ చూపకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. వైస్ చైర్మన్ జయమని మాట్లాడుతూ, కాంట్రాక్టు కార్మికులు, జేఎల్ఎం గ్రేడ్ 2 కార్మికులను రెగ్యులర్ చేయాలని, కొత్త సర్వీస్ రెగ్యులేషన్లు రద్దు చేసి, ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.తిరుపతి సర్కిల్ జేఏసీ చైర్మన్ గోపి మాట్లాడుతూ, కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, రిటైర్ అయిన ఉద్యోగులకు అపరిమిత వైద్య సౌకర్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై వినతి పత్రం తిరుపతి జిల్లా కలెక్టర్‌కు అందజే శారు. ఉద్యోగుల కష్టనష్టాలను ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రికి తెలియజేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ బైక్ ర్యాలీలో డిస్కం వైస్ చైర్మన్ బి.ఎల్.చలపతి, షణ్ముఖం, రీజినల్ కన్వీనర్ ఏలుమలై, కో-చైర్మన్ మోహన్, వైస్ చైర్మన్ ఐ.సుబ్రహ్మణ్యం, కార్తీక్, దామోదర్ రెడ్డి, మహాదేవరెడ్డి, శివ, హరికృష్ణ, చక్రవర్తి, చంద్రశేఖర్ నాయుడు, కుమార్ తదితర నాయకులతో పాటు నాయుడుపేట, గూడూరు, పుత్తూరు, తిరుపతి రూరల్, ఆపరేషన్ డివిజన్, సర్కిల్ ఆఫీస్, కార్పొరేట్ ఆఫీస్‌లకు చెందిన కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మామిడి రైతుల ఖాతాల్లో రూ.480 కోట్లు జమ చేయాలి

ఆలస్యం చేస్తే ఉద్యమం తప్పదు : మామిడి రైతుల సంక్షేమ సంఘం

విశాలాంధ్ర - చిత్తూరు: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి రైతుల అకౌంట్లో వెంటనే రూ 480 కోట్లు జమ చేయాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతుల సంక్షేమ సంఘం నేతల డిమాండ్ చేశారు. . మంగళవారం చిత్తూరు లోని ఎస్టియు కార్యాలయంలో మామిడి రైతుల సంక్షేమ సంఘం సమావేశం డాక్టర్ టి. జనార్ధన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంఘ నేతలు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో పల్ప్ ఫ్యాక్టరీలకు తోతాపురి మామిడి సరఫరా చేసి మూడు నెలలు దాటినా నేటికీ రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయక పోవడం దుర్మార్గమన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 35 వేల మంది రైతులు 4 లక్షల టన్నులు మామిడి , సరఫరా చేసిన నేపథ్యంలో,15 రోజుల్లోగా బిల్లు చెల్లించాలని నిబంధనలు ఉన్నా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకురూ 12 కిలోకు అమలు చేయని నేపథ్యంలో ,నేటికీ సియం, వ్యవసాయశాఖా మంత్రి,జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యేల హామీలు మేరకు ఒక ఫ్యాక్టరీ పైన చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమే మిటిని ప్రశ్నించారు. ప్రపంచ మామిడి దినోత్సవం సందర్భంగా చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలు సైతం మరిచారానని ప్రశ్నించారు. జిల్లా యంత్రాంగం సైతం 35 వేలాది మంది రైతుల ప్రయోజనాల కన్నా 35 ఫ్యాక్టరీలకు వైపే ముగ్గు ముగ్గు చూపుతుం డడం రైతులంటే ప్రభుత్వానికి ఎంత అలుసో బోధపడుతోందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా మామిడి రైతులకు చెల్లించాల్సిన బకాయిలు అటు ఫ్యాక్టరీలు, రాంపులు రూ 8 చొప్పున ప్రభుత్వం నాలుగు చొప్పున 480 కోట్లు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 30లోగా చెల్లించకుంటే అక్టోబర్లో ప్రత్యక్ష ఆందోళనకు సంసిద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంక్షేమ సంఘం నేతలు , హేమలత,, సి. మునీశ్వర్ రెడ్డి, కె.ముని రత్నం నాయుడు ఎ.ఉమాపతి నాయుడు, పి.భారతి, బి.మురళి సహాయ కార్యదర్శులు ఎం. లవ కుమార్ రెడ్డి కె.హరిబాబు, చంద్రమౌళిరెడ్డి, కె.సురేంద్రన్ కోశాధికారి, పిఎల్ సంజీవరెడ్డి, బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.